ఇంటర్నెట్ నిలిపివేతపై కేంద్రం క్షమాపణ

బేషరతుగా క్షమాపణలు చెప్పిన కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబర్ 10న ఇంటర్నెట్ సే వలు నిలిపివేయడంపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉం డేందుకు పరిమిత ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు ఆయన వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు నాలుగు పేజీల అఫిడవిట్ దాఖలు చేస్తూ, ఉన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పా రు. కాగా, ఇంటర్నెట్ నిలిపివేతపై అక్టోబర్ 11న సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ విషయంలో తమ గత ఆదేశాలను ఉల్లంఘించారంటూ కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హోంశాఖ కార్యదర్శి తన వివరణను అఫిడవిట్ రూపంలో కోర్టుకు సమర్పించారు.

మతం మారితే బీసీ రిజర్వేషన్ వర్తించదు

- కీలక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం
- సామాజిక వెనుకబాటుతనాన్ని బదిలీ చేయలేమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: హిందూ మతంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులు ఇస్లాంలోకి మారిన తర్వాత పూర్వపు హోదా ఆధారంగా బీసీ రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గత సామాజిక వ్యవస్థలోని వెనుకబాటుతనాన్ని మతం మారిన తర్వాత కొనసాగించలేమని తెలిపింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాలను ఆచరించే వ్యక్తిని షెడ్యూల్డ్ కులం సభ్యుడిగా పరిగణించలేమని పేర్కొంది.జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పు వెలువరించింది. ఇస్లాంలోకి మారిన వ్యక్తి కేవలం మతమార్పిడి ఆధారంగా బీసీ (ముస్లిం) కేటగిరీ కింద రిజర్వేషన్ కోరలేరని పేర్కొన్న మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మతం మారిన ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన హైకోర్టు తీర్పును సమర్థించింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. మతం మారడం వల్లనే నిర్దేశిత బీసీ సమాజంలో సభ్యత్వం లభించదని, పూర్వపు కులం లేదా సామాజిక వర్గ హోదాను ముస్లిం బీసీ కేటగిరీలోకి ఆటోమేటిక్‌గా మార్చలేమని ధర్మాసనం తెలిపింది. ఇస్లాం, క్రైస్తవం లేదా ఇతర హిందూయేతర సామాజిక వ్యవస్థలోకి మారిన తర్వాత, పూర్వపు హోదా ఆధారంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) కింద రిజర్వేషన్ లేదా ఇతర హక్కులు కోరలేరని పేర్కొంది. ఇస్లాంలోకి మారిన వ్యక్తి తమిళనాడులోని 7 నిర్దేశిత బీసీ సమాజాల్లో ఏదో ఒకదానికి సభ్యుడు కాలేరని స్పష్టం చేసింది. పూర్వపు సామాజిక వెనుకబాటుతనం మాత్రమే కొత్త సామాజిక వర్గంలో సభ్యత్వానికి చట్టపరమైన ఆధారం కాదని పేర్కొంది. మతమార్పిడి ఒక్కటే అర్హతగా పరిగణించరాదని తేల్చిచెప్పింది. తిరిగి హిందూ మతంలోకి వచ్చిన వ్యక్తి అర్హతను పూర్వపు హోదా ఆధారంగా మాత్రమే నిర్ణయించలేమని, అసలు కుల గుర్తింపు పునరుద్ధరించబడిందా, రాజ్యాంగ, చట్టపరమైన అర్హతలు ఉన్నాయా అనేది సమర్థ అధికారి వాస్తవాల ఆధారంగా నిర్ణయించాలని తెలిపింది. తమిళనాడు ప్రభుత్వం 2024 మార్చి 9న జారీ చేసిన ఉత్తర్వులపై ఈ వివాదం ఏర్పడింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వారు ఇస్లాంలోకి మారినందుకు రిజర్వేషన్ కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఉత్తర్వులు ఇచ్చామని ప్రభుత్వం వాదించింది. వెనుకబడిన వర్గాల కమిషన్ నివేదిక ఆధారంగా, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాలు, డీనోటిఫైడ్ సమాజాలు, షెడ్యూల్డ్ కులాల్లోని అర్హులు ఇస్లాంను స్వీకరిస్తే బీసీ (ముస్లిం) సమాజ ధ్రువపత్రాలు జారీ చేసే అధికారం తమకుందని తమిళనాడు ప్రభుత్వం తన వాదనలో పేర్కొంది కూడా. 2015లో హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారిన సమీర్ అహ్మద్ 2016లో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా మతమార్పిడిని ప్రకటించారు. రిజర్వేషన్ కోసం తనను 'ముస్లిం లెబ్బె' సమాజానికి చెందిన వ్యక్తిగా గుర్తించే ధ్రువపత్రం కోరారు. జూన్ 25న మద్రాస్ హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది. సుప్రీంకోర్టు ఆగస్టు 7న తీర్పును రిజర్వ్ చేసి, గురువారం హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది.

HDFC BANK
We understand your world

నమోదిత కార్యాలయం : HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి - 400013 మరియు రిటైల్ పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్‌గా కార్యాలయంలో ఒకటి : HDFC బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (ఈస్ట్), ముంబయి-400042 వద్ద కలిగి ఉంది

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన సెక్యూరిటీల అమ్మకం కొరకు నోటీసు మరియు అమ్మకం సమాచారం

[illegible]

క్ర. సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీతల పేరు	14 అక్టోబర్, 2026 నాటికి రావల్సిన బకాయి మొత్తం	అమ్మకం నోటీసు తేది
1	XXXXXXXXXX2925	సంపత్ రెడ్డి కొన్నె	32,156.57	16-10-2026
2	XXXXXXXXXX7382	పి సంతోష్ కుమార్	63,129.39	16-10-2026
3	XXXXXXXXXX5051	గుత్తికొండ శ్రీనివాస్	3,54,525.50	16-10-2026

తేది : 16.10.2026 సం/-
ప్రదేశం : తెలంగాణ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

చైనా సరిహద్దుల్లో మరో కీలక రహదారి!

లద్దాఖ్‌లో రూ.3,350 కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ: దేశ రక్షణ, సరిహద్దు ప్రాంతాల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే దిశగా లద్దాఖ్‌లో కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుమారు రూ.3,350 కోట్ల విలువైన ఐదు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది 298 కిలోమీటర్ల నిమ్ము పదుమ్ దార్చా రహదారి. సరిహద్దు రహదారుల సంస్థ నిర్మించిన ఈ మార్గం లద్దాఖ్‌లోని నిమ్మును హిమాచల్‌ప్రదేశ్‌లోని దార్చాతో కలుపుతుంది. ఇప్పటివరకు లద్దాఖ్‌కు శ్రీనగర్‌లేహ్, మనాలిలేహ్ మార్గాలు ప్రధాన రవాణా సదుపాయాలుగా ఉన్నాయి. కొత్త రహదారి అందుబాటులోకి రావడంతో మరో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడింది. దీని వల్ల సైనిక సిబ్బంది, ఆయుధ సామగ్రి, ఇతర అవసరమైన వస్తువులను తరలించేందుకు అదనపు సౌకర్యం లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. లేహ్‌లోని కుషోక్ బకులా రింపోచీ విమానాశ్రయంలో రూ.640కోట్లతో నిర్మించిన కొత్త ప్రయాణికుల టెర్మినల్‌ను ప్రధాని ప్రారంభించారు. 23,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ టెర్మినల్‌కు ఏడాదికి 35 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం ఉంది. ఇది ప్రయాణికుల సామర్థ్యం మాత్రమే; ప్రస్తుతం అంతమంది ప్రయాణిస్తున్నారని అర్థం కాదు. లద్దాఖ్‌లో 9 మెగావాట్ల హను చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుతోపాటు 66 కేవీ విద్యుత్ ప్రసార మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు.

పురాతన శిలాచిత్రాలకు ప్రత్యేక పార్కు

లేహ్‌లోని సింధు ఘాట్ వద్ద దేశంలోనే తొలి శిలాచిత్రాల సంరక్షణ పార్కును కూడా ప్రారంభించారు. వేల సంవత్సరాల క్రితం రాళ్లపై చెక్కిన జంతువులు, మనుషులు, ఇతర ఆకృతులను సంరక్షించేందుకు ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ కొత్త ప్రాజెక్టులతో లద్దాఖ్‌లో ప్రయాణ సదుపాయాలు, విద్యుత్, నీటి లభ్యత మెరుగుపడతాయని పేర్కొన్నారు.

సముద్రంలో తేలిన ఐఫోన్లు

హర్మూజ్‌లో మునిగిన కార్గో షిప్

టెహ్రాన్: హోర్ముజ్ జలసంధిలో యూఏఈకి చెం దిన కార్గో నౌక జీఎఫ్ఎస్ ప్రైడ్ మునిగిపోయింది. నౌకలోని 21 మంది సిబ్బందిని సురక్షితంగా తరలించినట్లు సింగపూర్ సముద్ర, నౌకాశ్రయ ప్రాధికార సంస్థ తెలిపింది. ఎవరికీ గాయాలు కాలేదని పేర్కొంది. నౌక మునిగిన ప్రాంతంలో ఐఫోన్ బాక్సులు, ఖరీదైన పరిమళాల సీసాల ప్యాకెట్లు తేలుతున్నట్లు వైరల్ వీడియోలో కనిపిస్తోంది. చిన్న పడవల్లో వచ్చిన కొందరు వాటిని తీసుకుంటున్న దృశ్యాలు కూడా ఉన్నాయి. దుబాయ్ నుం చి సరుకులు తరలిస్తున్న సింగపూర్ జెండా ఉన్న నౌకలో ఈ వస్తువులు ఉన్నట్లు ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. జీఎఫ్ఎస్ ప్రైడ్‌ను గుర్తుతెలియని ప్రొజెక్టైల్ తాకడంతో మంటలు చెలరేగి బుధవారం నౌక మునిగిందని సముద్ర మార్గ అధికారులు తెలిపారు. అయితే, అనుమతి లేని మార్గంలో జలసంధి గుండా వెళ్తూ నౌక నౌకాదళ మైన్‌ను ఢీకొని మునిగిందని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తెలిపింది. దీంతో నౌక మునకకు కచ్చితమైన కారణంపై భిన్న వాదనలు కొనసాగుతున్నాయి.నౌకలో ఐఫోన్లు, ఖరీదైన పరిమళాలతోపాటు సు మారు 2,500 కంటైనర్లు ఉన్నాయని 'ది సన్' పేర్కొంది. నౌక మునిగిన తర్వాత సరుకులు నీటి పై చెల్లాచెదురుగా కనిపించాయని, వాటిని తీసుకునేందుకు చిన్న పడవలు ఘటనాస్థలికి చేరుకున్నాయని తెలిపింది. కాగా, గత 10 రోజులుగా హోర్ముజ్ జలసంధి చుట్టు పక్కల వాణిజ్య నౌకలపై దాడులు తీవ్రతరమయ్యాయని ఇరాన్ తెలిపింది.

NIDO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ nido

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి,
తేది: 16.10.2026 NIDO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున,

17 రాష్ట్రాల్లో ఇక ఎస్ఎస్ఆర్

ఈసీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్న వేళ కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాల్లో ఓటర్ల జాబితాల స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఆదేశించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 21 కింద ఈ ప్రక్రియను చేపట్టనున్నట్టు తెలిపింది. 2027 జనవరి 1ను అర్హత తేదీగా నిర్ణయించింది. అర్హులైన ఓటర్లు, యువత, తొలిసారి ఓటు హ క్కు పొందే వారిని చేర్చడం, నమోదుల్లో తప్పులు సరిచేయడం, జాబితాల కచ్చితత్వాన్ని మెరుగుపరచడం ఎస్ఎస్ఆర్ లక్ష్యమని పేర్కొంది. అండమాన్‌నికోబార్ దీవులు, అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, మణిపూర్, పుదుచ్చేరి, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లో ఈ సవరణ జరుగుతుంది. ప్రత్యేక సమగ్ర సవరణ కొనసాగుతున్న లేదా ఇటీవల పూర్తయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్ షెడ్యూల్‌ను తరువాత ప్రకటిస్తామని ఈసీ తెలిపింది. సవరణ ప్రక్రియలో పాల్గొనే చీఫ్ ఎలక్టోరల్ ఆ ఫీసర్ (సీఈఓ), జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), ఎ లక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ), బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బూత్‌స్థాయి అధికారులు (బీఎల్ఓలు)కు తగిన సిబ్బంది, వనరులు సమకూర్చాలని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది. నియోజకవర్గంలోని అర్హులైన పౌరులు ఎవరూ జాబితా నుంచి మిగలకుండా, అనర్హులు చేరకుండా చూడాల్సిన బాధ్యత ఈఆర్ఓదేనని పేర్కొంది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ, మరో తొమ్మిది మంది ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈసీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలకు నోటీసులు జారీ చేసిన కొన్ని గంటలకే ఈసీ ప్రకటన వెలువడింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank
(A Government of India Undertaking)

ఎఆర్ఎంబి హైదరాబాద్: ప్లాట్ నం. 3, మొదటి అంతస్తు, రీజెన్సీ ప్లాజా, ఇంటి నం. 7-1-450/ఆర్‌పి/3/1/ఎ, మైత్రి విహార్ పరియా, అమీర్‌పేట్, హైదరాబాద్ 500 016 ఇ-మెయిల్: cs4732@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

[illegible]

సెక్యూర్డ్ అస్సెట్ల యొక్క షెడ్యూల్

లాట్ నం.	బ్రాంచ్ పేరు, ఖాతా కు సంబంధించి పేరు & చిరునామాలు రుణగ్రహీత	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ/యజమాని పేరు (తనఖాదారు/అస్తి)	ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది డి) స్వాధీనత స్వభావం లాంఛన ప్రాయంగా/ భౌతికముగా / నిర్మాణాత్మకముగా	ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది / సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకట్లు రుణభారాల వివరాలు
1	బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ (020700), ఎఆర్ఎంబి హైదరాబాద్‌లో (473200) వద్ద ఖాతా పార్క్ చేయబడినది. [illegible]	[illegible]	ఎ) 03.01.2015 బి) రూ.32,09,30,979.42 [illegible] సి) 18.03.2015 [illegible]	A) Rs.3,31,50,000/- B) Rs.33,15,000/- C) Rs.1,00,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అమ్మకం [illegible]/11/2026లో గౌరవ తెలంగాణ హైకోర్టు నిర్ణయానికి లోబడి ఉంటుంది.

ఇ- వేలం అమ్మకం నియమ నిబంధనలు : [illegible] https://baanknet.com [illegible] తేది: 03.11.2026న ఉ 11.00 గంలకు [illegible] https://baanknet.com & www.pnbindia.in ను రిఫర్ చేయగలరు.

తేది: 14.10.2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

హోర్ముజ్ సమస్య తీరితే భారత్‌కు 7% వృద్ధి!

చమురు సరఫరా సాధారణమైతే ఆర్థిక వ్యవస్థకు ఊరట



మన తెలంగాణ, స్పెషల్ డెస్క్: పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతలు తగ్గి హోర్ముజ్ జలసంధి సంక్షోభం పరిష్కారమైతే భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊరట లభించనుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) పేర్కొంది. చమురు సరఫరా సాధారణ స్థితికి చేరుకుంటే 2026, 2027 సంవత్సరాల్లో భారత్ సుమారు 7 శాతం వృద్ధిని సా ధించే అవకాశం ఉందని అంచనా వేసింది. మంగళవారం విడుదల చేసిన 'వరల్ ఎకనామిక్ ఔట్‌లుక్' నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. గత జూలైలో భారత వృద్ధిని 6.4 శాతంగా అంచనా వేసిన ఐఎంఎఫ్ తా జాగా దాన్ని 7 శాతానికి పెంచింది. దేశీయ వినియోగం, సేవల రంగం, పెట్టుబడులు ఆ ర్థిక వ్యవస్థకు బలంగా నిలుస్తున్నాయని తెలిపింది. హోర్ముజ్ జలసంధి 2027 మార్చి నాటికి తిరిగి తెరుచుకుని, అక్టోబర్ నాటికి సముద్ర రవాణా సాధారణ స్థితికి చేరుతుందన్న అంచనాతో ఈ వృద్ధి లెక్కలను రూపొందించినట్లు పేర్కొంది. అయితే యుద్ధం కొనసాగి చమురు సరఫరాకు అంతరాయం ఏ ర్పడితే ముడిచమురు ధరలు పెరిగి భారత్‌పై ప్రతికూల ప్రభావం పడవచ్చని హెచ్చరించింది. దిగుమతి వ్యయం పెరగడంతో రవాణా, పరిశ్రమ లు, వ్యవసాయ రంగాలపై భారం పడటంతో పాటు నిత్యావసరాల ధ రలు కూడా పెరిగే ప్రమాదముందని తెలిపిం ది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2026లో 3.1 శా తం, 2027లో 3.4 శాతంగా ఉండవచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. కృత్రిమ మేధ, డేటా సెంటర్లలో పెట్టుబడులు ప్రపంచ వృద్ధికి ఊతమిస్తున్నాయని పేర్కొంది.

కేంద్ర మంత్రి మురుగన్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఆమోదించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. సమాచార, ప్రసారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖల సహాయ మంత్రిగా ఉన్న మురుగన్ మంగళవారం రాజీనామా చేశారు. తమిళనాడుకు తిరిగి వెళ్లి రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయాలనుకుంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీకి ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. "ప్రధాని సలహా మేరకు భారత రాష్ట్రపతి, రాజ్యాంగంలోని 75వ అధికరణంలోని రెండో నిబంధన ప్రకారం కేంద్ర మంత్రిమండలి నుంచి డాక్టర్ ఎల్.మురుగన్ రాజీనామా ఆమోదించారు" అని రాష్ట్రపతి భవన్ బుధవారం జారీ చేసిన ప్రకటనలో తెలిపింది. బీజేపీ రాజ్యసభకు మళ్లీ నామినేట్ చేయకపోవడంతో జూన్‌లో జార్జ్ కురియన్, జూలైలో రవ్‌నీత్ సింగ్ బిట్టూ రాజీనామా చేశారు. వారి తర్వాత మంత్రిమండలి నుంచి రాజీనామా చేసిన మూడో సహాయ మంత్రి మురుగన్. మురుగన్ సెప్టెంబర్ 2021 నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2024 ఏప్రిల్‌లో మధ్యప్రదేశ్ నుంచి ఎగువ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2030 ఏప్రిల్‌తో ముగియనుంది. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకోవాలనుకుంటున్నట్లు మురుగన్ తెలిపారు.

పాక్‌లో స్కూల్ పైకప్పు కూలి 34 మంది చిన్నారుల మృతి

పెషావర్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్ రాజధాని పెషావర్‌లో గురువారం ఓ ప్రైవేటు స్కూలు పైకప్పు కూలి 34 మంది విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయురాలు మృతి చెందారు. మృతుల్లో ఎక్కువ మంది 13 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులే ఉన్నారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పేషావర్ అంతర్గత నగర ప్రాంతంలోని దీర్ కాలనీలో ఈ ఘటన జరిగిందని పేషావర్ క్యాపిటల్ సిటీ పోలీస్ చీఫ్ మియాన్ సయీద్ తెలిపారు. స్కూల్ యజమానిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఆరుగురు బాలికలు సహా 29 మంది విద్యార్థులు, ఒక మహిళా ఉపాధ్యాయురాలు మృతి చెందినట్లు లేడీ రీడింగ్ హాస్పిటల్ (ఎల్ఆర్‌హెచ్) ప్రతినిధి మహ్మద్ ఆసిమ్ తెలిపారు. 20 మంది విద్యార్థులు సహా 40 మందికిపైగా గాయపడ్డారని చెప్పారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితి ప్రకటించినట్లు ఆసిమ్ తెలిపారు. 28 మంది పిల్లలు, ఒక ఉపాధ్యాయురాలి మృతదేహాలను ఆస్పత్రికి తీసుకొచ్చారని, మరో రెండు మృతదేహాలను ప్రావిన్స్ రాజధానిలోని నసీరుల్లా ఖాన్ బాబర్ మెమోరియల్ హాస్పిటల్‌కు తరలించినట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.భవనం కూలిన ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్టు పెషావర్ డిప్యూటీ కమిషనర్ అఫాక్ వజీర్ తెలిపారు.కాగా, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం పట్ల పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

USG TECH SOLUTIONS LIMITED
CIN:L29109TG1999PLC032129
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇ.నెం. 9/HIG-A & 10/HIG, పశ్చిమ భవన్, 4వ అంతస్తు, ఎపిహెచ్‌బి కాలనీ, ఇందిర నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ, 500032
కార్పొరేట్ ఆఫీస్: ఆఫీస్ నెం. 507-509, దేవికా టవర్స్, చందర్ నగర్, ఘజియాబాద్, ఉత్తర్ ప్రదేశ్, 201011
వెబ్‌సైట్: www.usgtechsolutions.com, ఇమెయిల్ ఐడి: Secretarial@usgtechsolutions.com ఫోన్: + 91 11 4131 5203

30 సెప్టెంబర్, 2026 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర త్రైమాసిక ముగింపు 30.09.2026 (ఆడిట్‌కాని)	స్వతంత్ర త్రైమాసిక ముగింపు 30.06.2026 (ఆడిట్‌కాని)	స్వతంత్ర త్రైమాసిక ముగింపు 30.09.2025 (ఆడిట్‌కాని)	స్వతంత్ర అర్థ సంవత్సర ముగింపు 30.09.2026 (ఆడిట్‌కాని)	ఏకీకృత త్రైమాసిక ముగింపు 30.09.2026 (ఆడిట్‌కాని)	ఏకీకృత త్రైమాసిక ముగింపు 30.06.2026 (ఆడిట్‌కాని)	ఏకీకృత త్రైమాసిక ముగింపు 30.09.2025 (ఆడిట్‌కాని)	ఏకీకృత అర్థ సంవత్సర ముగింపు 30.09.2026 (ఆడిట్‌కాని)	స్వతంత్ర సం॥ ముగింపు 31.03.2026 (ఆడిట్ అయిన)	ఏకీకృత సం॥ ముగింపు 31.03.2026 (ఆడిట్ అయిన)
1	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
2	నికర లాభం/(నష్టం) మినహాయించిన, అసాధారణ ఐటమ్‌లు మరియు పన్నుకు పూర్వము	-2.37	-7.61	-3.14	-9.98	-6.92	-12.02	-7.90	-18.94	-16.87	-37.02
3	నికర లాభం/(నష్టం) పన్నులు, మైనార్టీ ఇంటరెస్ట్, పన్నుకు పూర్వము	-2.37	-7.61	-3.14	-9.98	-6.92	-12.02	-7.90	-18.94	-16.87	-37.02
4	నికర లాభం/(నష్టం) పన్నులు, మైనార్టీ ఇంటరెస్ట్ తరువాత	-2.37	-7.61	-3.14	-9.98	-6.92	-12.02	-7.90	-18.94	-16.87	-37.02
5	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0	0.00
6	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42
7	ఒక ఈక్విటీ వాటాకు ఆదాయం (నిలిపివేసిన ఆపరేషన్ కొరకు)										
	(1) బేసిక్	-0.01	-0.02	-0.01	-0.03	-0.02	-0.03	-0.02	-0.05	-0.04	-0.06
	(2) డైల్యూటెడ్	-0.01	-0.02	-0.01	-0.03	-0.02	-0.03	-0.02	-0.05	-0.04	-0.06

గమనికలు:
1. కంపెనీ వారు ప్రాథమికంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, ద్వారా జారీచేసిన అకౌంటింగ్ స్టాండర్డ్ (AS) 17 ప్రకారం, సింగిల్ సెగ్మెంట్‌గా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్/ఐటి వ్యాపారములో నిమగ్నమైనారు.
2. పైన తెలిపిన ఫలితములను బోర్డు యొక్క ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు 15 అక్టోబర్, 2026న జరిగిన సంబంధిత సమావేశములో బోర్డు డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్‌చే 30 సెప్టెంబర్, 2026 నాటి త్రైమాసిక మరియు అర్థసంవత్సరం ముగింపు కొరకు ఫలితములపై పరిమిత సమీక్ష నివేదిక చేపట్టారు.
3. RIS PTY LTD (పూర్తిగా విదేశీ యాజమాన్యంలో సబ్సిడరి) నిషర్గ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ & Zeal Appartment LLP. వారితో కలిసి, USG టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ కొరకు యొక్క 30 సెప్టెంబర్, 2026 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరం ముగింపు ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించారు.

తేది: 15.10.2026
ప్రదేశం: న్యూ ఢిల్లీ

USG టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ కొరకు
సం/-
నరేష్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01451093